
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 122
పేజీలు : 7
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 19-11-2023

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను!

నేను సైతం
భువన భవనపు
బావుటానై
పైకి లేస్తాను!



...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా



కారు గుర్తు మీద కంగా రాయే....
ప్రజలేమో బేజారాయే...

పదేళ్ల పాలన పరేషాన్ ఆయే
హామీలు ఏమో తుంగలో తొక్కే

తన సొంత ఆస్తులు పైపైకి పెంచుకునుడాయే...
కొడుకు, బిడ్డ, అల్లుడు కు పదవులాయే....

ప్రజలకు ఏమో గొర్లు బర్లాయే
తనకేమో ఫామ్ హౌస్, ప్రగతి భవనాలాయే..

చాలు దొరో... సెలవు దొరో..
నీ పాలన ఇక చాలు...
అని జనాలు అనుడాయే..

కాంగ్రెసు ఒక్క అవకాశం కోసం పోటీ పడుతుండే...
పువ్వు గుర్తోల్లు అక్కడ, ఇక్కడ, మనమే ఉండాలే....
బీసీ ముఖ్యమంత్రిని చేస్తా అనుడాయే....

గిన్ని ఆశలు జూపుడు...
ఎందుకనుకుంటరు..

ఒకరికి ఏమో అధికారం పోతదని భయం...
ఇంకొకరికేమో అధికారం కోసం తాపత్రయం...

ఈసారి ఎన్నికలు మస్తు... జబర్దస్త్...

...కొండ కింది సురేందర్ రెడ్డి
జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

## 'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్



... 2 లో



## బిఎల్ఆర్ పాదయాత్ర

4 లో




2 లో

# గులాబీ గూటికి చేరని 17 స్థానాలు

### రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం కనీసం ఖాతా తెరవలేదు

60 ఏళ్లను ప్రత్యేక తెలంగాణ కలను తమ పోరాట పటిమతో సుసాధ్యం చేసింది బీఆర్ఎస్(టీఆర్ఎస్) పార్టీ. ఉద్యమ నేత కేసీఆర్ వ్యూహ ప్రతి వ్యూహాలు, తెలంగాణ ప్రజల సమిష్టి పోరాటాల ఫలితంగా తలొగ్గిన కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాట చేసింది. ఆ తరువాత జరిగిన పరిణామాలతో బీఆర్ఎస్ ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది. అదే సమయంలో అందివచ్చిన అవకాశాన్ని తమకు అనుకూలంగా మలచుకున్నారు కేసీఆర్. బీఆర్ఎస్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్న స్థాయికి తీసుకెళ్లారు. ఫలితంగానే.. 2014లో సంపూర్ణ మెజార్టీతో తెలంగాణలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీఆర్ఎస్. ఆ తరువాత జరిగిన వరుస ఉప ఎన్నికల్లోనూ జయకేతనం ఎగురవేసింది. ఇక 2018లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తన సత్తా చాటింది. మునుపటి ఎన్నికల్లో 66 చోట్ల గెలిస్తే.. ఈ ఎన్నికల్లో ఏకంగా 88 స్థానాలు గెలిచింది. అయితే, ప్రతి ఎన్నికల్లో విజయదుందుభి మోగించి తెలంగాణలో గులాబీ జెండాను బలంగా పాతిన టీఆర్ఎస్.. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం కనీసం ఖాతా తెరవలేదు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 17 స్థానాల్లో టీఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు గెలిచిన దాఖలాలు లేవు. అయితే, ఆ స్థానాల్లో గెలిచిన అభ్యర్థులు తరువాత బీఆర్ఎస్(టీఆర్ఎస్)లో చేరినా.. తదుపరి ఎన్నికల్లో ఓటమే ఎదురైంది. దాంతో.. ఈ 17 స్థానాలు ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచాయి.

# కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు

- కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులు ఖర్చుచేయలేదు..
- దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది
- టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్లతో తీవ్రంగా నష్టపోయిన నిరుద్యోగ యువత
- బీసీల అభివృద్ధికి బడ్జెట్లో కేంద్రం 3,300 కేటాయిస్తే.. 77 కోట్లు మాత్రమే ఖర్చు
- గద్వాలలో ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



2 లో



# ఏపీలో పెరిగిన మద్యం ధరలు

**జయభేరి, విజయవాడ, నవంబర్ 18 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మందుబాబులకు తాగకుండానే కిక్ ఇచ్చింది. మరోసారి మద్యం ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రూపాయల్లో విధించే పన్నును శాతాల్లోకి మారుస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ వెల్లడించారు. ట్యాక్స్ను సవరించాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల అన్ని మద్యం బ్రాండ్లపై ఒకే రకమైన భారం పడుతుంది. క్వార్టర్ సీసాపై రూ. 10, ఫుల్ బాటిల్పై రూ. 20 పెంచుతూ ఎక్సైజ్ శాఖ అధికారులు ఉత్తర్వులు

మిగతా 2 లో

# సచివాలయం ఎందుకు




**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 18 :**

సీఎం, మంత్రులు అందుబాటులో లేని సెక్రటేరియేట్ ఎందుకు..? అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నిక దొర తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతోన్న యుద్ధం అన్నారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో భట్టి కార్నర్ మీటింగ్ లో పలువురు బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భట్టి తెలంగాణ సీఎం కావాలంటూ ఖానాపూర్ గ్రామస్తుల ఆకాంక్ష అని అన్నారు. జలగం వెంగళరావు తర్వాత ఖమ్మం జిల్లా నుంచి భట్టికే అవకాశం ఉందన్న ఖానాపూర్ వాసులు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిరలో ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి పదేళ్లు కావస్తోన్నా.. సీఎం, మంత్రులు సెక్రటేరియేట్టుకు రావడం లేదని అన్నారు. సీఎం, మంత్రులు అందుబాటులో లేని సెక్రటేరియేట్ ఎందుకు..? అని ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు కుంగిపోతున్నాయని తెలిపారు. కాళేశ్వరం పేరుతో రూ. 1లక్ష కోట్లు.. మిషన్ భగీరధ పేరుతో రూ. 50 వేల కోట్లు నిరుపయోగం చేశారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీ జరుగుతోందని మేం గొంతు చించుకుని అరిచాం.. గళమెత్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకోకుంటే రాష్ట్రానికే భవిష్యత్తే ఉండదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దించుదాం.. టీఆర్ఎస్ నేతలను దంచుదాం.. సంపదను ప్రజలకు పంచుదామన్నారు.ఇళ్ల స్థలం ఇవ్వనున్నాం.. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 2 లక్షల

మిగతా 4 లో

# అహ్మదాబాద్ లో ఒక రోజు అద్దె లక్ష




**జయభేరి, గాంధీనగర్, నవంబర్ 18 :**

అసలే ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్. తలపడేది భీకర ఫామ్లో ఉన్న టీమిండియా.. అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియతో. 2003 ఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఇరు దేశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కప్పును ఒడిసిపట్టాలని చాలా పట్టుదలగా ఉన్నాయి. దీంతో ఈ మ్యాచ్లో హోరాహోరీ తప్పదని తేలిపోయింది. మాములుగానే భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్ అంటే నరాలు తెగే ఉత్కంఠ ఉంటుంది. ఇరు దేశాల అభిమానులు ఆ మ్యాచ్ కోసం ఆసక్తికా ఉత్కంఠగా ఎదురుచూస్తుంటారు. మైదానంలో ఆటగాళ్ల కవ్వింపులు, ఉద్వేగపూరిత క్షణాలు మ్యాచ్ను ఆసక్తికరంగా మారుస్తాయి. ICC ఈవెంట్లలో ఇది ఇంకాస్త ఎక్కువగా

మిగతా 4 లో



# బీజేపీ.. బీఆర్ఎస్ ఒక్కటే

- బీజేపీ కార్యకర్తలు పిచ్చోళ్లు
- బీజేపీ బయటకి మాట్లాడేది ఒకటి. తెర వెనుక జరిగేది ఒకటి
- సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసింది
- బండి సంజయ్ను రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది
- కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ మాట ఇచ్చిమోసం చేసింది
- ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?..
- మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్పై ఎందుకు చర్యలు తీసుకోలేదు
- తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశాను: విజయశాంతి

2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## గులాబీ గూటికి చేరని 17 స్థానాలు

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అంతంత మాత్రమే. చాలా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఇప్పటి వరకు ఖాతా తెరవలేదు. వాటిలో నాంపల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, కార్వాన్, మలక్పేట, బహదూర్ పురా, యాకర్ పురా ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఇప్పటి వరకు గెలుపొందలేదు. ఇక మహేశ్వరం, ఎల్బీనగర్ పరిస్థితి కూడా అంతే. మహేశ్వరం నుంచి తీగల కృష్ణారెడ్డి టీడీపీ తరఫున గెలుపొందారు. ఆ తరువాత ఆయన బీఆర్ఎస్లో చేరారు. 2018లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున సబితా ఇంద్రారెడ్డి గెలిచారు. ఆ తరువాత ఆమె బీఆర్ఎస్లో చేరారు. ఇక ఎల్బీనగర్లో 2014లో టీడీపీ నుంచి ఆర్ కృష్ణయ్య గెలిచారు. 2018లో కాంగ్రెస్ నుంచి సుధీర్ రెడ్డి గెలిచారు. ఈయన ఆ తరువాత బీఆర్ఎస్లో చేరారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని భద్రాచలం, ఇల్లందు, పినపాక, సత్తుపల్లి, అశ్వారావు పేట, మధిర, వైరా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గెలవలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత అంటే 2014లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని 10 స్థానాల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటే చోట గెలిచింది. జలగం వెంకట్రావు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పార్టీ జెండాను ఎగురవేశారు. మిగతా 9 స్థానాల్లోనూ ప్రత్యర్థులే విజయం సాధించారు. వైసీపీ నుంచి గెలిచిన మదన్ లాల్ (వైరా), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావు పేట), ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా అందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన పువ్వాడ అజయ్ (ఖమ్మం), కోరం కనకయ్య (ఇల్లందు) సైతం బీఆర్ఎస్లో చేరారు. ఇక పాలేరు నుంచి గెలిచిన కాంగ్రెస్ నేత రాంరెడ్డి వెంకట్ రెడ్డి హఠాన్మరణంతో.. ఉప ఎన్నిక జరుగగా బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన తుమ్మల నాగేశ్వరరావు గెలుపొందారు.ఇప్పటి వరకు బీఆర్ఎస్ ఖాతా కూడా తెరవని ఈ 17 స్థానాల్లో ఈ ఎన్నికల్లోనైనా గెలుస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం బీఆర్ఎస్ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మరి ఖాతా తెరవని ఈ 17 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలిచి.. రికార్డ్లను బ్రేక్ చేస్తుందా? లేదా? అన్నది తెలియాలంటే డిసెంబర్ 3వ తేదీ వరకు ఎదురు చూడాల్సిందే.

## ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు

జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం నాడు అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..''కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం.బీసీలకు బడ్జెట్లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది.2జీ కేసీఆర్ కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలాయి. తెలంగాణలో బీఆర్ఎస్కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం'' అని అమిత్ షా స్పష్టం చేశారు.

## బీజేపీ.. బీఆర్ఎస్ ఒక్కటే

సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్ని ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ.. ''బండి సంజయ్ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్ని సడెన్గా తీసేశారు. బండి సంజయ్ని తీసేయవద్దని చెప్పాను. సంజయ్ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశాను.ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్పై చర్యలు తీసుకోలేదు. కేసీఆర్పై చర్యలు ఎందుకు తీసుకోలేదని మోదీనే అడుగుతున్నా. ఆధారాలు ఉన్నా కేసీఆర్పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మోదీ, షా, నడ్డా తెలంగాణకి వచ్చినప్పుడల్లా కేసీఆర్పై ఆరోపణలు చేశారు. కానీ చర్యలు తీసుకోలేదు.మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్పై ఎందుకు చర్యలు తీసుకోలేదు'' అని విజయశాంతి ప్రశ్నించారు.''బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే. బీజేపీ కార్యకర్తలు పిచ్చోళ్లు. బీజేపీ బయటకి మాట్లాడేది ఒకటి. తెర వెనుక జరిగేది ఒకటి. కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ పోరాడుతోంది. కాళేశ్వరంపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కొందరు మీడియా వ్యక్తులు నాపై ఘాటైన హెడ్లైన్స్ పెట్టారు. నన్ను తిట్టే హక్కు మీకు ఎక్కడిది. కేసీఆర్ ఇచ్చే డబ్బులకి లొంగిపోయే వ్యక్తిని కాదు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి మంచి బుద్ధి రావాలని కోరుకుంటున్నాను.నన్ను విమర్శించే వాళ్లు నోరు అదుపులో పెట్టుకోవాలి. కేసీఆర్ నన్ను సస్పెండ్ చేశారు. నేనే రాజీనామా చేశానని ప్రచారం చేశారు. కేసీఆర్ని గద్దె దింపడం కోసం ఎంత దూరమైనా వెళ్తా. ఆనాటి కాంగ్రెస్ నాయకుల్లో కొంతమందిని కేసీఆర్ కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మా పార్టీ వాళ్లని కలుసుకోవడం ఆనందంగా ఉంది'' అని విజయశాంతి అన్నారు.

## ఏపీలో పెరిగిన మద్యం ధరలు

జారీ చేశారు. ప్రస్తుతం వ్యాట్ వసూళ్లలో మార్పులు తీసుకురావడం వల్ల తరచూ విక్రయించే బ్రాండ్లపై కొంత భారం పడింది. క్వార్టర్ బాటిల్పై రూ. 1040 వరకూ, హాఫ్ బాటిల్పై రూ. 1050 వరకూ, ఫుల్ బాటిల్పై రూ. 1090 వరకూ ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. మద్యం బాటిళ్లపై ఉన్న ఐఎంఎఫ్ఎల్ ఆధారంగా పన్నుల శాతాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ. 2,500 లోపు ఉంటే దానిపై 250శాతం, రూ. 2,500 దాటితే దానిపై 150శాతం పన్నులు విధించినట్లు తెలిపారు. ఇక బీరుపై 225%, వైన్పై 200%, విదేశీ మద్యంపై 75% ఎఆర్ఈటీ ఉంటుందని పేర్కొన్నారు. విదేశీ బ్రాండ్ల పై ఉన్న ధరలను చాలా కాలంగా పెంచలేదని, వాటి రవాణా, ఇతర ఖర్చుల ఆధారంగా ప్రస్తుతం పెంచామని వివరించారు.గతంలో 180ఎంఎల్ లిక్కర్ సీసా ధర రూ. 150 కాగా ప్రస్తుతం అలాగే ఉంది. అయితే 750 ఎంఎల్ మద్యం బాటిల్ ధర గతంలో 800 కాగా ఇప్పుడు కూడా అలాగే స్థిరంగా ఉంది. కొన్ని 180ఎంఎల్ లిక్కర్ బ్రాండ్ల పై రూ. 200 నుంచి రూ. 210 పెరిగింది. అంటే రూ. 10 అదనంగా చెల్లించాలి. కొన్ని 750 ఎంఎల్ లిక్కర్ సీసా ధర గతంలో రూ. 4330 ఉండగా ప్రస్తుతం రూ. 5450కి పెరిగింది. అంటే.. రూ. 1120 పెరిగిందన మాట. ఇలా కొన్నింటిపై ట్యాక్స్ ప్రభావం పడితే.. మరి కొన్నింటిపై స్థిరంగా కొనసాగుతోంది. ఏఆర్ఈటీ శ్లాబులు రూపాయల్లో ఉన్నందున అన్ని బ్రాండ్లపై పన్నులు సమానంగా లేవు. కనుక... అన్నీ ఒకేలా ఉండటం కోసం నిర్ణీత ధర నుంచి ఏఆర్ఈటీని శాతాల్లోకి మార్చింది ఎక్సైజ్ శాఖ. దీని వల్ల అన్ని రకాల మద్యం బ్రాండ్లపై పన్నుల భారం ఒకేలా పడనుంది. ఐఎంఎఫ్ఎల్ (IMFL) కనీస ధర 2వేల 500 రూపాయల లోపు ఉంటే దానిపై 250 శాతం పెరిగింది. 2వేల 500 రూపాయలు దాటితే 150 శాతం పెరిగింది. ఇక బీరుపై 225 శాతం, వైన్పై 200 శాతం ధరలు పెరిగాయి. ఫారిన్ లిక్కర్పై 75 శాతం ఏఆర్ఈటీ పెరిగింది. దీనికి బట్టి... ఒక ఫుల్ బాటిల్ ప్రస్తుతం 570 రూపాయలు ఉంటే... ఇప్పుడు 590 రూపాయలు అయ్యింది. అంటే 20 రూపాయలు పెరిగింది. మరో బ్రాండ్ క్వార్టర్ 200 రూపాయల నుంచి 210 రూపాయలకు పెరిగింది. కొన్ని బ్రాండ్లలో క్వార్టర్ బాటిల్పై 10 నుంచి 40 రూపాయల వరకు, హాఫ్ బాటిల్పై 10 నుంచి 50 రూపాయల వరకు, ఫుల్ బాటిల్పై 10 నుంచి 90 రూపాయల వరకు ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. ఫారిన్ లిక్కర్పై చాలాకాలంగా ధరలు పెరగలేదు. పెరుగుతున్న రవాణా, ఇతర ఖర్చుల కారణంగా ధరలు పెంచాల్సి వచ్చిందని తెలిపారు.. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ. సరఫరాదారులకు ఇచ్చే ధరను 20శాతం పెంచారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# రాజకీయ ప్రకటనల మాయాజాలం

# ఓటర్లల్ల అయోమయం

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఎలక్షన్ వేసే తుది గడువు సమీపిస్తుండడంతో ఆయా రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని పదునైన వస్త్రాలను సంధిస్తోంది... బిజెపి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ ఇలా అనేక పార్టీలు తమకు అనుకూలంగా చేసే ప్రకటనలే ఇప్పుడు ఓటర్లను అయోమయం పాలు చేస్తుంది..**




✍ జయభేరి, హైదరాబాద్ :

నిజానికి ఆనాటి రోజుల్లో ఒక ప్రకటన ఇస్తే దాంట్లో ఎంతో కొంత వాస్తవం అనేది కచ్చితంగా ఉండేలా చూసుకున్నారు ఆనాటి ప్రజా పరిపాలకులు... కానీ నేటి రాజకీయాల్లో మానవ జీవన విధానంలో మార్పు చెందిన దగ్గర నుంచి ప్రకటన అంటే పచ్చి అబద్ధం అన్నట్టుగా మీడియా కథనాలు ఇవ్వాల జనాలను పక్కదోవ పట్టిస్తున్నాయి.. మీడియా అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన నాలుగవ పిల్లర్గా అర్థాన్ని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, అదే మీడియా వ్యాపార వస్తువుగా మారిపోయి సమాజాన్ని బాగు చేయకపోగా వక్రీకరించే దిశగా ఆచరణాత్మకంగా అడుగులు వేస్తోంది..

**రాజకీయ ప్రకటనలో కాంగ్రెస్ ముందు వరుసలో ఉంటే మేమేం తక్కువ కాదు అన్నట్టుగా బి.ఆర్.ఎస్ పార్టీ కూడా అనేక రకాలుగా రాజకీయ ప్రకటనలు ఆయా ఛానల్ లలో కుప్పలు తెప్పలుగా మనకు ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి వీక్షకుల కంట పడుతూనే వస్తోంది.. ఇంతకీ ప్రకటనలు వస్తే జనాలు ఎందుకు అయోమయం అవుతున్నారు అనే కదా మీ సందేహం!?**

తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించేందుకు తెలంగాణ భాషను యాసను ఆధారం చేసుకుని రాజకీయ పార్టీలు చేసే ప్రకటనలు ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నాయి... రాష్ట్ర రాజకీయాల్లో నాయకులు ఓట్లు వేయాలి అంటే ప్రజలకు దగ్గరగా ఉండాలి కానీ వీళ్ళు చేసే సోషల్ మీడియా ప్రచారం మామూలుగా లేదు ఒకరిపై మరొకరు పోటీ తత్వంతో చేసే రాజకీయ ప్రయోజనాలను కోసం చేసే ప్రకటనలు ఇప్పుడు జనాలకే కాదు, ఆయా పార్టీల నేతలకు ముగింత కలవరాన్ని తెచ్చిపెడుతుందనే విషయం ఇప్పుడు అందరినీ ఆలోచింపచేస్తోంది... ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ వాళ్లు చేసిన రాజకీయ ప్రకటన ఎంతో ఇబ్బంది పెట్టిందని, కేంద్ర ఎన్నికల కమిషనర్ కి కంప్లైంట్ చేసిన సంగతి మనందరికీ తెలిసిందే... ఇక ఇదే కోవలో ఒక పార్టీని అయోమయంలో పడేంతగా చేసిన రాజకీయ ప్రకటనలు ఇక ప్రజలను అదేనండి ఓటర్లను ఎంత అయోమయంలో పడేసిందో మనం ఒకసారి అంచనా వేసుకోవచ్చు...

**ప్రధానంగా ప్రజా సమస్యలను మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడంలో ఆయా రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజల కోసం పని చేయాలి... అందుకోసం ప్రజల మధ్యన తిరుగుతూ ప్రజల్లో ఉండే సమస్యలని వారి జీవనస్థితిగతులను తెలుసుకొని ప్రయత్నం చేయాలి... కానీ ఇప్పుడున్న మూడు ప్రధాన పార్టీల నేతలు కేవలం సోషల్ మీడియా ప్రచారానికి ఎక్కువగా ముగ్గు చూపుతున్నట్టుగా కనిపిస్తోంది...**




**అందుకేనేమో సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను చూసి ఆపోజిషన్ పార్టీ నేతలే బెంబేలెత్తిపోయేలా చేస్తున్న రాజకీయ ప్రకటనలో నటించే నటీనటులు నటించడం లేదు వాళ్ళు జీవం పోస్తున్నారు... ఆ నటీనటులను తలదన్నే మాదిరిగానే రాజకీయ పార్టీల నేతలు కూడా భలేగా నటిస్తూ ప్రజల మధ్యన తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు... ఒకరు దోష వేస్తూ ఓట్లు అడుక్కోవడం ఇంకొకరు ఒక బాబాతో చెప్పులతో కొట్టించుకొని ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నం.... మొత్తానికి ఎలాగైనా గెలవాలి అనే ఉద్దేశంతో ఆయా మతాలలో ప్రార్థనలు పూజలు...**

ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేయాలి. కానీ నేతలు ప్రజల మద్దతు కూడగట్టుకుంటూనే సోషల్ మీడియాను అస్త్రంగా చేసుకొని ఆ తరువాత వివిధ కార్యక్రమాల్లో నిమగ్నం అవుతూ ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు... ఇదెక్కడి ప్రజాస్వామ్యం!? ఇది ఎక్కడి పోటీ తత్వం!? అనే రీతిలో నేటి రాజకీయ నాయకుల పరిస్థితి చూస్తుంటే పగటి వేషగాడిలాగా కనిపిస్తోంది... మొత్తానికి వివిధ శాటిలైట్ ఛానల్లో వచ్చే రాజకీయ ప్రకటనలు చూసి జనాలు ఆశ్చర్యపోతూ అవునా అనిపించేంతగా తమ మనసును ఆయా పార్టీల వైపు మళ్ళింపచేస్తున్నారు... వాస్తవానికి ప్రజాస్వామ్యంలో ప్రజల వద్దకు నేతలు వచ్చి వారి సమస్యలు తెలుసుకోవాలి గాని ఇలా కేవలం సోషల్ మీడియాలో ప్రకటనలు చేస్తూ ఓట్లు దండుకునే వారిని ఇకనైనా పసిగట్టి ఓటర్లు జాగ్రత్త పడాలి...

**రెండున్నర గంటల సినిమా చూసి మనం ఏడుస్తాం నవ్వుతాం మనల్ని మనమే మరచిపోతాం ఇక అదే కోవలో రాజకీయ ప్రకటనలు చూసి కూడా జనం ఒకంత ఒత్తిడికి లోనయ్యి ఓటును తమ వైపు మళ్లింపుకునే ప్రయత్నం చేస్తున్నాయి ఆయా పార్టీల సోషల్ మీడియా కథనాలు.... వాస్తవాన్ని గ్రహింపజేసేలా నిజాన్ని నిర్భయంగా చెప్పేలా మీడియా నేడు పనిచేయటం లేదు అనేది నగ్నసత్యం... ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నేటి రాజకీయాలు పూర్తిగా ఆర్థిక సంబంధమైన రాజకీయాలుగా మారిపోయి జనాల జీవన పరిస్థితిని దుర్భర జీవితంలోకి నెట్టివేస్తున్నాయి... ఇదిలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో పూర్తిగా బానిస బతుకుల మధ్యనే తెలంగాణ జీవన ముఖచిత్రం బలి కాక తప్పదు... పొలిటికల్ ఆడ్ ఇది పదునైన కత్తిలా పనిచేస్తాయి... ఒక వైపే చూస్తున్న ప్రజలకి మరొకవైపు ఏది నిజమో ఏది అబద్ధమో తెలియజేసేలా ప్రజలు ఆలోచన చేయాలి... అంతేకానీ ప్రకటనలను చూసి మోసపోవద్దు. వాళ్ళు చెప్పే మాటలు అస్సలు వినొద్దు... ఎందుకంటే రాజకీయంలో ప్రకటనలు చేస్తూ వారు ఓటు వేసిన తరువాత ఆ ప్రకటనలు మన కంటికి కనపడవు... గెలిచిన నేతలే మన కళ్ళ ముందర ఉంటారు. వారితో మనం పని చేయించుకోవాలి కానీ వారికి వత్తాసు పలుకుతూ బానిసలుగా మారవద్దు... ప్రకటనల ఉచ్చులో పడిపోయి ఐదు సంవత్సరాల బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దు... నేటి ఆధునిక సాంకేతిక సమాజంలో ప్రకటనలు చేసుకోవచ్చు కానీ వాటిని నియంత్రణ చేసే దిశగా నియంత్రణ నియంమవాలి చేతులుడికిపోయింది...**

అందు కారణం వారికున్న రాజ్యాంగపు హక్కులను ఆసరాగా చేసుకుని ప్రకటనలను గుప్పిస్తున్నారు... అందువల్ల మనం విజ్ఞులైన ఓటర్లు... ఒక నిమిషం ఆలోచించి, ఓటు వేసే ముందు మన కోసం ఎవరు పని చేస్తారో తెలుసుకొని వారికి ఓటు వేసుకోవాలి.. ప్రకటనల ఉచ్చులు పడిపోకుండా ఓటర్లు తస్మా జాగ్రత్త పగటి వేషగాళ్ల అమ్మాయిలు పడిపోకండి ప్రజాస్వామ్య మనుగడను దెబ్బతీయకండి... సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను చూసి మోసపోవద్దు.... ఎన్నికలు ప్రజ స్వామ్య బద్ధంగా జరుగుతాయి. కాబట్టి అపోహలకు తావులేదు...



...✍ కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు




# అభివృద్ధి మరచిన ఎమ్మెల్యే ని ఓటర్లు తరిమి కొట్టాలి

**- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్**

✍ జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపాలిటీ అశోక్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్. ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించిన ఆయన 10 సంవత్సరాలలో మేడ్చల్ కి మల్లారెడ్డి చేసిందేమి లేదని, ప్రజల బాగోగు కోసం ఎప్పుడు ఆలోచించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తుంది తప్పకుండ మీ అందరికి అండగా ఉంటుంది అన్నారు.




# కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

## మంత్రి మల్లారెడ్డి కి మద్దతుగా ఆటో.. క్యాబ్ డ్రైవర్స్ భారీ ర్యాలీ

**జయభేరి, మేడిపల్లి :**
దేశంలోనీ అన్ని రాష్ట్రలకు అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్, మేడ్చల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవి ఇన్ఫో ప్రైడ్ గ్రౌండ్ నుండి ఉప్పల్ డిపో మీదుగా బోడుప్పల్ వరకు నిర్వహించిన ర్యాలీలో మేడ్చల్ బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యుటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని అందిస్తూ ప్రతి ముఖం లో ఆనందం నింపుతుంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రూపొం





దించిన మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తయారు చేశారని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ కి భారీ మెజారిటీ అందించాలని అన్నారు. తనకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు నగర పరిధిలోని 9, 15 వ డివిజన్లలో గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యుటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు బచ్చ రాజు, బండారి మంజుల రవీందర్, కౌడే పోచయ్య, బోడుప్పల్ బీఎస్ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి, డాక్టర్ భద్రా రెడ్డి, డాక్టర్ ప్రీతి రెడ్డి, నాయకులు బండారి రవీందర్, కొత్త రవి గౌడ్, ప్రభు తదితరులు పల్గొన్నారు.



# కాంగ్రెస్ వల్లే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్18:**
తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయింది కాంగ్రెస్ వల్లే అని మూడుచింతల పల్లి కాంగ్రెస్ వర్కింగ్ యూత్ అధ్యక్షుడు నవీన్ అన్నారు. మూడుచింతలపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ వల్లే సాధ్యం అయిందని గొప్పలు చెపుతున్న నేతలు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. మూడుచింతలపల్లి మండలాన్ని దత్తత తీసుకున్న సీఎం కేసీఆర్ ఈ మండలానికి ఏమి చేశారని ప్రశ్నించారు. అంతేకాక ప్రభుత్వ కార్యకలాపాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న, పక్కా భవనాలు కట్టించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. లక్ష్మాపూర్ గ్రామానికి కనీసం నక్ష లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రిగా మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో మెడిగడ్డ కుంగిపోయిది ,మల్లన్న సాగర్ ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, కేవలం వాళ్ళ జేబులు నింపు కోవడానికే అని ఆయన ధ్వజమెత్తారు.నీళ్లు నిధుల నియామకాలు అంటూ గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. అమరుల ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని.. కానీ వారి కుటుంబాల్లో ఒక్కరికి కూడా కెసిఆర్ సర్కార్ ఉద్యోగం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. దొరల పాలన కు భూ స్థాపితం కావాలంటే ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు, అలాగే మేడ్చల్ నియోజకవర్గంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ వర్కింగ్ యూత్ అధ్యక్షుడు నవీన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ కు మరో షాక్

- **పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన యూత్ అధ్యక్షుడు**

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్18:**
కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోలిపల్లి రాజశేఖర్ రెడ్డి తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించాడు. పార్టీ లో కీలకంగా పని చేసిన తనకు ప్రస్తుతం తగిన గుర్తింపు లేకపోవడం కారణంగానే పార్టీ మనుగడ చేయలేనంటున్నాడు. భవిష్యత్ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని చెప్పారు. ఇదేమైనా పార్టీ లో కీలకంగా పని చేసిన యూత్ అధ్యక్షుడు ఎన్నికల సమయంలో పార్టీని వీడడం పెద్ద దెబ్బనని చెప్పవచ్చు.

# బండారి లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీ

## నాచారం డివిజన్ నుండే వస్తుందన్న సాయి జెన్ శేఖర్

**జయభేరి, ఉప్పల్ :**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపులో భారీ మెజారిటీ నాచారం డివిజన్ నుండే వస్తుందని బిఅర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ అన్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాచారం డివిజన్ లో నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజన్ శేఖర్ అధ్యక్షతన బూత్ కమిటీ ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలతో బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ కమిటీ సమావేశంలో బూత్ కమిటీ ఇన్చార్జిలకు, క్లస్టర్ ఇన్చార్జిలకు గ్రేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నాచారం డివిజన్ లో గడపగడపకు వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి



మరీ ఓట్లు అభ్యర్థిస్తున్నారని, నాచారం డివిజన్ లో ఉన్న ఓట్లన్నీ సమీకరించడానికి సుమారు 500 మందికి బాధ్యత అప్పగించడం జరిగిందనీ, వారు ప్రతి ఇంటికి వెళ్లి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కరపత్రాలు పంచుతూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, 100 ఓట్ల ఇన్చార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు. ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలి

## కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటున్న బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**
బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతీ కాలనీకి సంబంధిత అధికారులతో వచ్చి, సమస్యలన్నీ దగ్గరుండి పరిష్కరిస్తానని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ డివిజన్ లోని శ్రీరమణపురం, చర్చి కాలనీలలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పెద్దఎత్తున ప్రచారం చేశారు. ఈ ప్రచార మార్గమధ్యలో కేసీఆర్ పథకాలకు ఆకర్షితులైన 300మంది యువకులు, మహిళలు, గడ్డం రవి, సంబడి నరేష్ ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ గడిచిన పదేండ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణను ఆగం చెయ్యడానికి కంకణం కట్టుకొని అసత్యాలు ప్రచారం చేసే కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కేసీఆర్ బీమాప్రతీ ఇంటికి ధీమాను, పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పై పూలు జల్లుతూ, బొట్టు పెట్టి, హారతులిస్తూ ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని అభ్యర్థించారు. ఈ ప్రచార యాత్రలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్, ఆకుల మహేందర్, సంతోష్ రెడ్డి, పీ జితేందర్ రెడ్డి, బాబు యాదవ్, ముస్తాక్ అహ్మద్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బిఆరఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





# రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

**జయభేరి, ఉప్పల్ :**
ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి అపార్ట్ సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి. హబ్సిగూడ డివిజన్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి రెసిడెంట్షి వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి రెసిడెన్సి చాంద్ భాషా అధ్యక్షులు ఏర్పాటుచేసిన సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, బి.వి చారి, పసుల ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి, హనుమంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సంజయ్ జెన్, సురేందర్ రెడ్డి, గణపతి పాల్గొని రెసిడెన్సివాసులను మద్దతు కోరడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన రెసిడెన్సి వాసులు తమ పూర్తి మద్దతు ఉప్పల్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందని తెలియజేశారు. సమావేశాన్ని ఉద్దేశించి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటిం వారి సమస్యలు ఏమున్నా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన 9 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి పథంలో నిలిచింది అన్నది అందరికీ తెలిసిన విషయమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెసిడెన్సి వాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**జయభేరి, మేడ్చల్ :**
క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత అన్నారు. కళాశాలలో స్పోర్ట్స్23 పేరిట ఇంట్రా కాలేజ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. శనివారం ముగింపు వేడుకల్లో ప్రిన్సిపాల్ పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యతలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థిణులు పాల్గొన్నారు.



# బీఆర్ ఎస్ గెలుపు విపక్షాలకు చెంప పెట్టు

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్18:**
బీఆర్ఎస్ పాలనలో పల్లెలు ప్రగతి రథంలో దూసుకు పోతున్నాయని ఆపార్టీ నేతలు అన్నారు. శామిర్ పేట్ మండలం మురహరిపల్లి, యాడారం గ్రామాల్లో చామకూర షాలిని మహేందర్ రెడ్డి ఇంటిటి ప్రచారంలో పాల్గొన్నారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ సారి ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్లుబాయి బాబు, పార్టీ అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ లు ధారభాస్కర్, యాంజాల సుజాత, సరసం మోహన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్ల జగదీష్ గౌడ్,ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రచారంలో దూసుకెళ్తున్న కారు

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్18:**
కారు పార్టీ ప్రచారం గ్రామాల్లో హై స్పీడ్ లో దూసుకెళ్తుంది. ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా శామిర్ పేట్ మండలం లాల్ గాడి మలక్ పేట గ్రామంలో మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతు గా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత దశాబ్ద కాలంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ ఎస్ తోనే ప్రగతి సాధ్యమని ఈ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# లాల్ గడి మలక్ పేట్ లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్18:**
శామిర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. గడప గడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు హామీలను ప్రజలకు వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ తోనే ఈ ప్రాంత ప్రజల కల సాకారం అయిందని. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షుడు తలారి సాయిబాబు, గ్రామ అధ్యక్షుడు నేమురి అర్జున్ గౌడ్, ఉపాధ్యక్షుడు బండ సతీష్, యూత్ అధ్యక్షుడు బండారి బాబు, మాజీ ఎంపిటిసి మల్లేష్,నల్ల పాండు, వేముల ఉపేందర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.



jayabheridaily.com
ప్రభాత జయభేరి



# డిహైడ్రేషన్ గురయిన కవిత

✍ జయభేరి, జగిత్యాల

డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన కవిత విశ్రాంతి తీసుకునే క్రమంలో అక్కడ చిన్నారితో ముచ్చటించారు. దీనిపై కల్వకుంట్ల కవిత "ఎక్స్" లో స్పందిస్తూ ... "నేను ఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను" అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యధావిధిగా కొనసాగించారు.

# తికమక.. మకతిక... ఓటర్లకు కన్ ఫ్యూజన్

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 18 :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ అభ్యర్థుల పేర్లు ఒకటే కావడంతో ఓటర్లు తికమక పడుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లున్న పలువురు అభ్యర్థులు ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగారు. దీంతో అసలు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరు? స్వతంత్ర అభ్యర్థి ఎవరు అనేది ఓటర్లకు కన్ ఫ్యూజన్ గా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓట్లను చీల్చి వారి విజయాన్ని ప్రభావితం చేసేలా కొందరు అభ్యర్థుల పేరున్న వారితో నామినేషన్లు వేయించారని సమాచారం.ఇంటి పేరు వేరైనా అసలు పేరు ఒకటే కావడంతో తమకు తలనొప్పిగా మారిందని అభ్యర్థులు లబోదిబోమంటున్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా , రాష్ట్ర రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్ పోటీ చేస్తుండగా, ఎ. అజయ్, కె. అజయ్ పేరున్న అభ్యర్థులు ఇండిపెండెంట్లుగా బరిలో నిలిచారు. కొడంగల్ నియోజకవర్గంలో పట్నం నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా ప్యాట నరేందర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు.నారాయణపేటలో ఎస్ రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండగా, కె. రాజేందర్ రెడ్డి ఇండిపెండెంటుగా నిలిచారు. మిర్యాలగూడ సెగ్మెంటులో బి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా, బి లక్ష్మారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోనూ ఎస్ సైదిరెడ్డి (బీఆర్ఎస్), టి సైదిరెడ్డి (ఏడీఆర్)లు ఎన్నికల బరిలో ఉన్నారు. మునుగోడులోనూ కె ప్రభాకర్ రెడ్డి పేరున్న వారు బీఆర్ఎస్, ఏడీఆర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఇంటి పేరు కూడా కలిసింది.మహేశ్వరంలో కె లక్ష్మారెడ్డి (కాంగ్రెస్), కె లక్ష్మారెడ్డి (జనశంఖారావం), పి సబిత (బీఆర్ఎస్), ఎం సబిత (స్వతంత్ర) అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. దీంతో ఓటర్లు అసలు పార్టీ అభ్యర్థులు ఎవరనేది వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎల్బీనగర్ లో బీఆర్ఎస్ పక్షాన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, డి సుధీర్ రెడ్డిలు నిలిచి ఓటర్లను సందిగ్ధంలో ముంచెత్తారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మంత్రి వి శ్రీనివాసగౌడ్ పై స్వతంత్ర అభ్యర్థి ఎం శ్రీనివాసులు గౌడ్ ఉన్నారు.దేవరకద్రలో ఏ వెంకటేశ్వరరెడ్డి ఉండగా, అదే పేరున్నఅభ్యర్థి స్వతంత్రంగా బరిలోకి దిగారు. దీంతో అసలు అభ్యర్థి ఎవరనేది ఓటర్లకు పజిల్ గా మారింది. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి, ఏడీఆర్ పార్టీ అభ్యర్థిగా మన్నె లక్ష్మారెడ్డి రంగంలో పోటీ పడుతున్నారు. ఇబ్రహీంపట్నంలోనూ మంచిరెడ్డి కిషన్ రెడ్డి(బీఆర్ఎస్), కె కిషన్ రెడ్డి(ఏడీఆర్) పోటీలో ఉన్నారు. అచ్చంపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుపై అదే పురున్న అభ్యర్థి ఏడీఆర్ పార్టీ పక్షాన నిలిచారు.ఒకే పేరున్న స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు స్క్రూటినీలో కొన్ని తిరస్కరించగా మరికొందరు బరిలో కొనసాగుతున్నారు. దీంతో అసలు అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇంకా పలు నియోజకవర్గాల్లో ఒకే పేరున్న అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మొత్తంమీద ఈ సారి ఒకే పేరున్న అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగడం విశేషంగా మారింది.

# కోర్కల్ లో బిజెపికి భారీ షాక్

✍ జయభేరి, హుజురాబాద్ :

హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి 200 మంది బిజెపి నాయకులు కార్యకర్తలు శనివారం హుజరాబాద్ బిఆర్ఎస్ కార్యాలయం లో హుజరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు 20 మంది ముస్లిం మైనార్టీ నాయకులు కూడా బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చూసి గతంలో బిఆర్ఎస్ పార్టీలో పనిచేసి బయటకు వెళ్లిన వారంతా తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ లోకి వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పురోగతి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ లో చేరిన కోర్కల్ మాజీ సర్పంచ్ కర్ర దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కౌశిక్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, నిన్నటి ఆశీర్వాద సభలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ కౌశిక్ రెడ్డికి గొప్ప ప్రాధాన్యమిచ్చారని, హుజురాబాద్ అభివృద్ధిలో ముఖ్యమంత్రి కూడా పాలిపంచుకుంటారని అనడంతో బిఆర్ఎస్ పార్టీ తోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని నమ్మకంతో పార్టీలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కోర్కల్ గ్రామ సర్పంచ్ మరి స్వామి, ఎంపీటీసీ సమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు రాకేష్, నరసింగపల్లి సర్పంచ్ కోమల్ రెడ్డి, నాయకులు తంబాల సమ్మయ్య, శంకర్, బాసుమియా, మునీర్, అంకుస్ అదపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓల్ జీడిమెట్ల డివిజన్ లో బీజేపీ కార్నర్ మీటింగ్

✍ జయభేరి, కుత్బుల్లాపూర్

జీడిమెట్ల డివిజన్,ఓల్డ్ జీడిమెట్ల వద్ద బిజెపి ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశానికి ,జీడిమెట్ల తదితర బస్తీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, బిజెపికి మద్దతుగా నిలిచారు.బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రచారానికి అపూర్వ స్పందన,కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఎమ్మెల్యే గెలిపించాలని అభ్యర్థించిన కూన శ్రీశైలం గౌడ్, కాలనీల్లో నెలకొన్న సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ కి స్థానికులు తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్లో పాదయాత్ర

✍ జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్ పద్మావతి కాలనీ పాద యాత్రలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ గీత ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పాదయాత్రలో కాలనీవాసులు బండారి లక్ష్మారెడ్డి కి బ్రహ్మ రథం పడుతున్నారు. మంగళ హారతులు కుంకుమ తిలకం తో వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పూర్తి మద్దతు బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందని భరోసా ఇస్తున్న ప్రజలు. ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని లోని సంక్షేమ పథకాలను 400కే గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి, వికలాంగుల పెన్షన్, రైతుబంధు, ప్రజలకు వివరిస్తూ ముచ్చటగా మూడోసారి కూడా మన తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ పాదయాత్రలో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులు సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓటమి ఖాయం

✍ జయభేరి, కీసర :

మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల్ బిజెపి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో తిమ్మాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, కీసర, దయర, గోధుమగుంట, గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారని 60 శాతం ఉన్న బీసీలకు కేవలం బీజేపీ వల్లే న్యాయం జరుగుతుందని కావున బీసీలు అందరూ బీజేపీ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి బీసీని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేసి బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలవించాలని కోరారు.



# పుట్టింది ఇక్కడే చచ్చేది ఇక్కడే

- ప్రజాసేవ కోసం ప్రాణాల సైతం లెక్కచేయను
- నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానం
- రేషన్ కార్డు లేక ఎంతో మంది నిరుపేదలు ఆవేదన వ్యక్తం
- గత ప్రభుత్వాలు కాంగ్రెస్, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదు

✍ జయభేరి, ఘట్ కేసర్ :

మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఇస్మాయిల్ ఖాన్ గుడా, యన్నంపేట్, రాజీవ్ గృహకల్ప, అన్నోజిగూడ, నారపల్లి, పోచారం, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని పార్టీ కార్యాలయలు ప్రారంభించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ముందు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి దళితున్ని ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాట ఇచ్చారు దాన్ని మర్చిపోయారని. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఎంతో మంది నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వాలు కాంగ్రెస్,బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక సమస్యను దగ్గర ఉండి పరిష్కరిస్తానని నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానం చేశారు.





▶▶ మొదటిపేజీ తరువాయి

# అహ్మదాబాద్ లో ఒక రోజు అద్దె లక్ష

ఉంటుంది. భారత్ఆస్ట్రేలియా మ్యాచ్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. క్రికెట్ను అమితంగా ప్రేమించే మన దేశంలో... అదీ ప్రపంచకప్ లాంటి మెగా ఈవెంట్లో భారత్ఆస్ట్రేలియా తలపడుతుంటే క్రికెట్ ప్రేమికులు చూస్తూ ఊరుకుంటారా.. అందుకే నవంబర్ 19న ఫైనల్ జరిగే గుజరాత్లోని అహ్మదాబాద్లో హోటల్ బుకింగ్లు జోరందుకున్నాయి. అక్టోబరు 15న భారత్, పాక్ మ్యాచ్ సమయంలో అహ్మదాబాద్లో హోటల్ ధరలు విపరీతంగా పెరగ్గా.. ఇప్పుడు వాటికి డబుల్గా పెరిగాయి. ప్రస్తుతం అహ్మదాబాద్లో హోటల్ ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ను ప్రత్యక్షంగా చూసేందుకు గుజరాత్ అహ్మదాబాద్లోని ఒకరోజు బస చేయాలంటే అక్షరాల లక్ష రూపాయలు చెల్లించాల్సిందే. అయినా సరే హోటల్ బుక్ చేసుకునేందుకు అభిమానులు వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం ఇక్కడ బేసిక్ హోటల్ రూమ్ ధరనే ఒక రాత్రికి రూ.10వేలుగా ఉంది. ఇక, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్లలో గది అద్దెకు తీసుకోవాలంటే ఒక రాత్రికి రూ.లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. ఇంకొన్ని లగ్జరీ హోటళ్లలో అయితే రూమ్ ఛార్జీ రూ.24వేల నుంచి ఏకంగా రూ.2,15,000కు చేరాయి. అహ్మదాబాద్కు విమాన టికెట్ ధరలు కూడా చుక్కలను తాకుతున్నాయి. కొన్ని ఎయిర్లైన్లలో టికెట్ ధరలు 200 నుంచి 300శాతం పెరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు, ఫైనల్ మ్యాచ్ కోసం నవంబరు 13న తుది దశ విక్రయం చేపట్టగా.. క్షణాల్లోనే టికెట్లన్నీ అమ్ముడయ్యాయి.భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్ తుది అంకానికి చేరుకుంది. గుజరాత్లోని అహ్మదాబాద్ వేదికగా జరగనున్న టైటిల్ పోరులో ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. కలను నెరవేర్చుకునేందుకు కేవలం ఒక్క అడుగు దూరంలో టీమిండియా ఉంది. భీకర ఫామ్లో ఉన్న టీమిండియా.... అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్లయినా ఆస్ట్రేలియన్లను మట్టికరిపించి ముచ్చటగా మూడోసారి ప్రపంచకప్పు ముద్దాడాలని భారత జట్టు పట్టుదలగా ఉంది. కోట్లాది మంది క్రికెట్ అభిమానుల కల తీర్చడానికి, ప్రపంచకప్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి ముద్దాడేందుకు టీమ్ఇండియా అడుగు దూరంలో ఉంది. ఈ టోర్నీలో అజేయంగా దూసుకెళ్తున్న రోహిత్ సేన సగర్వంగా ఫైనల్కు చేరింది. నవంబరు 19న అహ్మదాబాద్ స్టేడియంలో తుది పోరు జరగనుంది. ఈ మ్యాచ్ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న అభిమానులు.. అహ్మదాబాద్కు పోటెత్తుతున్నారు.

# సచివాలయం ఎందుకు

రుణ మాఫీ ఇస్తామన్నారు. రైతులకే కాదు.. రైతు కూలీలను ఆదుకునే పథకాలు మేనిఫెస్టోలో పెట్టామన్నారు. ప్రతేడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోదాలిస్తామని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర ప్రధాన భూమిక పోషించబోతోందని అన్నారు. పారిశ్రామికంగా మధిర అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్న టీడీపీ, సీపీఐ పార్టీలకు ధన్యవాదాలు అన్నారు. ప్రజలకు మేం గాలి మాటలు చెప్పడం లేదు.. సంతకాలతో కూడిన గ్యారెంటీ కార్డు ఇస్తున్నామన్నారు. విభజన తర్వాత తెలంగాణకు వచ్చిన సంపద అంతా దొరల దగ్గరికే వెళ్లిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా పేదలు పేదలుగానే మిగిలిపోయారు.. అలిసిపోయారన్నారు. నిరుద్యోగులు.. నిరుద్యోగులుగానే మిగిలిపోయారని తెలిపారు. దొరలపై పేదలు గెలవాలన్నారు. పేదలు గెలవాలంటే కాంగ్రెస్ గెలవడమే అని తెలిపారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. విద్యార్థుల కోసం రూ. 5 లక్షల క్రెడిట్ కార్డు ఇస్తామని తెలిపారు. విద్యార్థినులకు బ్యాటరీ స్కూటర్ పంపిణీ చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకుందామని భట్టి తెలిపారు.

# భూకబ్జాలు తప్ప మీకేం తెలుసు ?

- ప్రజల కోసం ఎన్నడైనా పోరాడి జైలుకుపోయారా ?
- కరీంనగర్ పై పూర్తి అవగాహనే లేని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి
- లక్ష ఫోన్లు, ఓటుకు రూ.10 వేలును నమ్ముకున్న గంగుల
- మీ సమస్యలపై పోరాడి జైలుకు పోయిన చరిత్ర నాది
- మీరు ఓట్లు వేయకుంటే పేదల పక్షాన పోరాడేవాళ్లు వెనుకంజవేస్తారు
- గంగుల లక్ష సెల్ ఫోన్ల, ఓటుకు రూ.10 వేలను నమ్ముకున్నడు
- ఓటుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ది చెప్పండి
- బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పిలుపు
- కరీంనగర్ వచ్చి అభివృద్ధి గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న



✍ జయభేరి, కరీంనగర్ :

'కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి భూకబ్జాలు తప్ప తెలుసు? అసలు ఆయనకు కరీంనగర్ పైన అవగాహనే లేదు. ఆయనతోపాటు బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఏ ఒక్కరోజైనా కరీంనగర్ ప్రజల కోసం పోరాటాలు చేశారా? ఏన్నడైనా జైలుకు పోయారా?''అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాను నిరంతరం ప్రజల కోసం పోరాడానని, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలుసహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని చెప్పారు. తాను ప్రజల కోసం కొట్లాడితే... తనకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట 74 కేసులని అన్నారు. ప్రజల కోసం తన కుటుంబాన్ని కూడా పక్కకు పెట్టి పోరాడానని, ఏనాడూ భార్యాపిల్లలకు పూర్తి సమయం కేటాయించలేదని చెప్పారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడేవారిని గెలిపించకపోతే... ఇకపై పేదల పక్షాన పోరాడేవాళ్లు వెనుకంజ వేసే ప్రమాదముందని హెచ్చరించారు. ఎన్నికల్లో భాగంగా ఈరోజు కమాన్ పూర్ గ్రామంలో ప్రచారం చేసిన బండి సంజయ్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగం లోని ముఖ్యాంశాలు... నిన్న కేసీఆర్.... కరీంనగర్ వచ్చి ఏం మాట్లాడిండు... 10 ఏళ్లలో ఏం చేసిండో చెప్పిండా? ఏమీ లేదు... నాకు మతపిచ్చి అట... ఒక సారేమో నా తల ఆరు ముక్కలు చేస్తనంటడు... ఆయనకు నేను చెప్తాక్కటే..... పేదలకు రేషన్ కార్డులిచ్చి నా తలనరుకు... పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వు నా తల నరుక్కుంటా. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు, నిరుద్యోగ భ్రుతి ఇవ్వు.. నా తల నరుక్కుంటా... పోనీ పంట నష్ట పరిహారం, కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వు.. నా తల నరుక్కుంటా...భరిస్తా...

# కారు దిగి బైక్ నడుపుతూ వెళ్లిన మన జానన్న



జయభేరి, సూర్యాపేట :

కాలినడకన నడిచి... బైక్ ఎక్కి మారుమూల ప్రాంతంలోని గంగ్లీ తండాకు వెళ్లిన జానన్న. మనోడు గెలిస్తే గిట్ల ఉంటది మీతో మాట ముచ్చట్లు ఉంటవి, దొర గెలిస్తే బాంచన్ అనే బతుకు ఉంటది వట్టే జానయ్య యాదవ్. సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని పెన్పాడు మండలం మేఘ్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగ్లీ తండా కు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో కారు దిగి బైక్ నడుపుతూ బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ శనివారం తండాలో పర్యటించారు. తండా లోని వీధులన్నీ తిరిగి తండా వాసులతో కాసేపు ముచ్చటించారు. తండాలో సరైన వసతులు లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను చెప్పగా ఓపిక గా విన్నారు. సరైన రోడ్డు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు జానన్న ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ తండాలకు సరైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే నా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.





కళ అనేది బహుజనులవారసత్వం.. కళని బతికించుకోవాలి.. కళాకారుల అండగా మేముంటాం అంటున్న వట్టే రేణుక జానయ్య యాదవ్. గుంపుల కోలాటం బృందం అక్కలతో అన్నను ఆదరించి ఏనుగు గుర్తుపై ఓటు వేయమని మన వట్టే జానన్న యాదవ్ ఆడబిడ్డలకు అండగా ఉంటాడని అన్నగా మీ ముందుకు వస్తున్నాడు. అక్క చెల్లెలు అందరూ ఆదరించి అసెంబ్లీకి పంపవలసిందిగా కోలాటం అక్కలతో మాట్లాడుతున్న వట్టే రేణుక యాదవ్ అన్నారు.





ఆ గడి నుండి ఈగడికి చేరిన 39వ వార్డు మాజీ కౌన్సిలర్ గాజుల రాంబాయమ్మ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## మృతుడి కుటుంబానికి అండగా ఉంటా

### బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్



జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని చివ్వెంల మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన తూముల ప్రకాష్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని వేళల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఐలాపురం సర్పంచ్ బోడవట్ల సునీత శ్రీను, దేశబోయిన సురేష్, పచ్చిపాల మధు, బోడబట్ల ప్రవీణ్, పచ్చిపాల నవీన్ తదితరున్నారు.



## తప్పు చేసి ఉంటే నన్ను ఉరివేయండి

### - డిప్యూటీ సీఎం శివకుమార్ సవాల్

జయభేరి, బెంగళూరు, నవంబర్ 18 :

మాజీ సీఎం కుమారస్వామికి ఎటువంటి రికార్డులు అయినా ఇస్తానని, తప్పు చేసి ఉంటే నన్ను ఉరివేయాలని, అందుకు వెనుకాడేది లేదని డీసీఎం శివకుమార్ సవాల్ విసిరారు. శుక్రవారం బెంగళూరులో డీసీఎం మీడియాతో మాట్లాడుతూ.. కుమారస్వామి ఎటువంటి రికార్డులు అడిగినా ఇచ్చేందుకు సిద్ధమన్నారు. లులు మాల్కు చెందిన భూమితో పాటు కరెంటు బిల్లులపై కుమారస్వామి ఆరోపణలన్నింటికీ సమాధానం చెబుతానన్నారు. లులు మాల్ స్థలం కేంద్ర ప్రభుత్వ సంస్థకు చెందినదన్నారు. వారు టెండర్ వేయగా నా మిత్రులు కొందరు దక్కించుకోగా వారి నుంచి నేను కొనుగోలు చేశానన్నారు. కుమారస్వామికు ఇంకా తెలియదని ఆయన తండ్రి దేవేగౌడ పదేళ్ళ కిందటనే సదరు భూమికి సంబంధించి తనిఖీ జరిపించారన్నారు. అన్నింటికీ నేను సిద్ధమని కానీ బ్లాక్మెయిల్కు భయపడేది లేదన్నారు. వారికి ఎటువంటి రికార్డులు కావాలన్నా ఇస్తానన్నారు. లులు మాల్ కట్టింది నేను కాదని శోభా డెవలపర్స్ అన్నారు. వారు ఏఏ బిల్లులు చెల్లించారో చూపుతారని వారికి నేను చెబుతానన్నారు.

# పాలకులు మారాలి పాలనా తీరు మారాలి

- ఇంతటి దౌర్భాగ్య పాలన ఎక్కడా చూడలే.....!
- కెసిఆర్ ను గద్దె దించడమే తెలంగాణ జన సమితి లక్ష్యం
- ప్రొఫెసర్ యం.కోదండరాం



జయభేరి, జగిత్యాల :

తెలంగాణ రాష్ట్రంలో నేడు పాలకులు మారాలి పాలనా తీరు మారాలి అని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమాల రథసారథి ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్యక్షతన తెలంగాణ జన సమితి కార్యకర్తల, అభిమానుల, ఉద్యమ కారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ యావత్ భారత్ దేశ చరిత్రలో ఇంతటి దౌర్భాగ్య పాలన ఎక్కడా చూడలే.....! అని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ను గద్దె దించడమే తెలంగాణ జన సమితి లక్ష్యం అని ఆయన నొక్కి వ్యాఖ్యానించారు. కెసిఆర్ ను ఒడిస్తే తప్పా ఆయన అహంకారం అంగదని, రాష్ట్రంలో విచ్చల విడి దోపిడీ నిలిచిపోదు అని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని ఆయన పలు సదర్భాలను వివరించారు. తెలంగాణ ప్రజలకు సరైన న్యాయం జరుగాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా, ఇతర ఏ సమస్య పరిష్కారం కావాలన్నా కెసిఆర్ ఓటమి పాలైతే తప్పా సాధ్యం కాదు అన్నారు. అందరం పోటీ చేస్తే ఓట్లు చీలి తెలంగాణ దోపిడీ దారులే మళ్లీ గెలువద్దని మేము జన సమితి ద్వారా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు వారితో పూర్తి స్థాయిలో కలిసి మద్దతు తెలుపడం, కాంగ్రెస్ గెలుపు కు కృషి చేయడం జరుగుతుందని వివరించారు.ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన కోసమే కృషి చేస్తామని తెలిపారు. పదేండ్ల పాలన వైఫల్యాలు, దోపిడీ, ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం, నిర్బంధాలు, అక్రమాలు, అవినీతి, అరాచకాలు తెలంగాణ ప్రజలకు పూర్తిగా అర్థమైపోయాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి కోరుట్ల, ధర్మపురి నియోజక వర్గాల ఇంచార్జులు కంతి మోహన్ రెడ్డి రెడ్డి, రామగిరి సంతోష్, జగిత్యాల పట్టణ ఇంచార్జి అల్లెంకి శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా నాయకులు బొజ్జ కనకయ్య,, సందేశ్, జహంగీర్, తరుణ్, ప్రముఖ న్యాయవాదులు, ఉద్యమ నాయకులు బండ భాస్కర్ రెడ్డి, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, ముద్దం ప్రభాకర్, డాక్టర్ ముస్కు గంగారెడ్డి, బండ శంకర్, పేట భాస్కర్, పోగుల రాజేశం, రాజన్న, చాంద్ పాషా, కొంద్ర జగన్, మైనార్టీ నాయకులు ఖాజా మీర్ అలీ, శరీఫోద్దిన్, విశాల్, పడకంటి లక్ష్మి నారాయణ, పొన్నం రాజమల్లు, కడ రాజన్నలతో పాటు ఉద్యమకారులు, నిరుద్యోగులు, తెలంగాణ జన సమితి కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# మోడీ.. కేసీఆర్ ఇద్దరు దొంగలే

జయభేరి, రంగారెడ్డి:

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ చౌరస్తాలో ఎన్ఎస్యూఐ దీక్షిత్ ఆధ్వర్యంలో విచిత్ర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు బల్మూరు వెంకట్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ యొక్క నిరసనలు 1000 మంది నిరుద్యోగ యువకులు పాల్గొనడం జరిగింది అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మీడియాతో మాట్లాడుతూ నాణ్యం ఇరువైపులా బొమ్మ బొరుసు ఎలా ఉంటుందో అదే విధంగా ఓవైపు కేసీఆర్ మరోవైపు మోడీ ఇద్దరూ దొంగలే ఇద్దరు కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి సామాన్య ప్రజలతో శ్రమను దోపిడీ చేశారు, ఇప్పుడు జరుగుతున్న ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ ఈ దొంగలకు ఓటు వేసి వృధా చేసుకోవద్దని హస్తం గుర్తుకే మీ ఓటు వేసి మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి గెలిపించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దయ సాగర్ రెడ్డి,రంజిత్,వినోద్ చారి, 1000 మంది ఎన్ఎస్యూ ఐ నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

**జయభేరి, హైదరాబాద్**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మంత్రి శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం జరిగిన కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం లో మంత్రి పాల్గొన్నారు. నేడు అధికారంలో ఉన్నామని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదు. అమీర్ పేట లో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎనన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం. 1994 లో నాటిన మొక్క తలసాని శ్రీనివాస్ యాదవ్ నేడు వృక్షం గా అభివృద్ధి చెందింది. నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన మహనీయులు ఎన్టీఆర్ ను ఎప్పుడు మరువనని అన్నారు.

# కూకట్ పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

**జయభేరి, శేరిలింగంపల్లి**

గత తొమ్మిదిన్నరేళ్లు గా తాము చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమకు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని శేరిలింగంపల్లి టిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఆయన నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో వెంట రాగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వ్యక్తిగతంగా కలుస్తూ తమకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా గాంధీ కోరుతున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భారీ మెజార్టీతో తమ విజయం ముందే ఖరారు అయిందని అయినా ఓటర్లను కలవాల్సిన బాధ్యత ఉంది కనుక కలుస్తున్నానన్నారు.

# ఒడిశాలో 11 జిల్లాల్లో బంద్

**జయభేరి, భువనేశ్వర్, నవంబర్ 18**

ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్ ఇప్పటిది కాదు. నెహ్రూ కాలం నాటి నుంచి పరంపరగా వస్తూనే ఉంది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది తెలంగాణ ఉద్యమం. అయితే తాజాగా పశ్చిమ ఒడిశాలో కోశాల్ పేరుతో ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ కొందరు నిరసనలు తెలియజేయడం చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ ప్రస్తుతం దీని తీవ్రత ఊపందుకందనే చెప్పాలి. దీని కోసం ప్రత్యేకంగా కోశల్ రాజ్య మిలిత కార్జ్యానుష్టన్ కమిటీ ఏర్పడి 11 జిల్లాల్లో బంద్కు పిలుపనిచ్చింది. ఈరోజు ఉదయం బోలంగీర్లో బంద్ ప్రభావం చాలా స్పష్టంగా కనిపించింది. ఆందోళనకారులు ఉదయం ఆరు గంటల నుంచే పెద్ద ఎత్తున నినాదాల చేస్తూ రోడ్లపైకి వచ్చారు. బంద్ కారణంగా వ్యాపార సంస్థలు, షాపులు స్వచ్ఛందంగా మూసివేయగా.. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బంద్ వేళ పోస్టాఫీస్ తెరచి ఉంచడంతో నిరసనకారులు ప్రదాన గేట్కి తాళం వేశారు. చాలా ప్రాంతాల్లో బస్సులను రోడ్లపై నిలిపి వేయడంతో రోడ్ల పై వాహనాలు నిలిచిపోయాయి. రాంపూర్, దుంగురిపల్లి ప్రాంతాల్లో కోశాల్ ప్రత్యేక హోదా కల్పించాలంటూ డిమాండ్ చేశారు. ప్రత్యేక బ్యానర్లు పట్టుకొని పెద్దగా నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చారు.ఇక భవానీపట్నం, కేసింగ ప్రాంతాల్లో ప్రైవేట్ బస్సులు కూడా నిలిచిపోయాయి. సంబల్పూర్లోని రైరాఖోల్ జాతీయ రహదారిని ఆందోళనకారులు చుట్టుముట్టారు. రోడ్డుపై వస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. మరి కొందరు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. 11జిల్లాల్లో వైద్య సేవలు మినహా అన్ని సేవలు మూతపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దఫా తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తుండటంతో అభివృద్ధిలో వెనకుబడిపోయిందని తమ ఆవేదనను వ్యక్త పరిచారు స్థానికులు. అందుకే కోశల్ కి ప్రత్యేక హోదా కల్పించాలని మహాబంద్కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక క్యాటగిరీ స్టేటస్ ఇవ్వకపోతే ప్రత్యేక రాష్ట్రాన్నైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి పెద్ద ఎత్తున ప్రజలు మద్దతు ఇస్తున్నారని కోశల్ రాజ్య మిలిత కార్జ్యానుష్టన్ కమిటీ చైర్మన్ ప్రమోద్ మిశ్రా అన్నారు. తమ ప్రాంతాన్ని వెంటనే అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని లేని ఎడల బంద్ మరింత తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ గవర్నర్కు మెమోరాండం సమర్పించారు.

# పురమల్ల గెలుపు ఆపలేరు

**జయభేరి, కరీంనగర్**

కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ గెలుపును ఎవరూ ఆపలేరని బావుపేట గ్రామస్తులు ముక్త కంఠంతో హామీ ఇచ్చారు. శీనన్న గెలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురమల్ల శ్రీనివాస్ విస్తృతంగా . నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు. బావుపేట ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. మహిళల నృత్యాలతో ఉర్రూతలూగించారు. గడప గడప కు, ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన యొక్క జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ప్రజల సేవే తన జీవిత లక్ష్యంగా ముందకు వెళుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కార్యదర్శి దుర్గం అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి చంద్రయ్య, SC సెల్ నాయకులు దావ ప్రభాకర్,కనుముల కొమురయ్య,కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నారపల్లి లో మల్లారెడ్డి రోడ్ షో

**జయభేరి, మేడ్చల్**

మేడ్చల్ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న మంత్రి మల్లారెడ్డి, ఘట్కేసర్ మండల పరిధి పోచారంలో నిర్వహించిన రోడ్ షో కుజనం భారీగా తరలివచ్చారు. అభివృద్ధికే జనం పట్టంకడతారని, కేసిఆర్ వైపు జనం ఉన్నారని, పదేళ్ల కాలంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి ధ్యేయంగా కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని మంత్రి మల్లారెడ్డి గుర్తు చేశారు. అత్తలేని పత్తాలేని కాంగ్రెస్, బిజెపి, పార్టీలు..కాంగ్రెస్ అంటే స్కాంలు తప్ప, స్కీము లేవంటూ మంత్రి మల్లారెడ్డి, ఇసుక పడ్డాడు..కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదని, మరి కాంగ్రెస్ చెప్పే గ్యారంటీలు ఉంటాయా అని ఎద్దేవా చేశారు..మూడవసారిబీఆర్ఎస్ జెండా ఎగురవేసి , ప్రజల అభివృధి లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# 'ధరణి' పోర్టల్ ఎత్తేసి పట్వారీ తీసుకొస్తారా

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 18 :**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ధరణి' పోర్టల్ ఎత్తేసి పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని చూస్తోందని, దీంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పవని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కామారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. రైతన్నకు భరోసా బీఆర్ఎస్ పార్టీ అని, ధరణి కావాలా? పట్వారీ వ్యవస్థ కావాలా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని, తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో నెంబర్.1 స్థానంలో నిలిచిందని అన్నారు. ధరణి ఎత్తేస్తే దళారుల రాజ్యం వస్తుందన్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం ఇస్తాం. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.3 వేలు అందిస్తాం. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం.' వంటి హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు మంత్రి కేటీఆర్. డిసెంబర్ 3 తర్వాత మహిళల కోసం 4 కొత్త పథకాలు తీసుకొస్తున్నామని చెప్పారు. 400కే సిలిండర్, ప్రతి పేద కుటుంబానికి 5లక్షల బీమా కల్పిస్తామన్నారు. కామారెడ్డి రోడ్ షోలో పాల్గొన్నారు కేటీఆర్. కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు తప్పవన్నారు. పట్వారీ వ్యవస్థ తీసుకువస్తామని కాంగ్రెస్ నేతలు చెప్తున్నారని.. అటువంటి వారికి అధికారం ఎందుకివ్వాలని ప్రశ్నించారు.

# జెండాలను మోసి.. పొగడ్తలకు ఊగి..
# నష్టపోకండి బహుజనులారా

**జయభేరి, సూర్యాపేట :**



అగ్రవర్ణ జెండాలను మోసి.. పొగడ్తలకు ఊగి నష్టపోకండి బహుజనులారాబీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య సతీమణి వట్టే రేణుక యాదవ్. లింగాల గ్రామం గడపగడప ప్రచారంలో భాగంగా బీసీలకు బహుజనులకు సోయి లేక కాదు.. బహుజనులకు సత్యం తెలియదు, తెలియనివ్వలేదు కూడా అగ్రవర్ణ పార్టీలు.. SC, ST లకు జనాభా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ ఉంది. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ లేక పోవడానికి కారణం ఏందీ? బీసీల కోసం అంబేద్కర్ సాధించిన 340ఆర్టికల్ గురించి తెలుసుకోండి.. ఈ ఆర్టికల్ ద్వారనే 1992లో మండల్ ఉద్యమంతో కేవలం ఉద్యోగాలలో మాత్రమే 27 శాతం రిజర్వేషన్ వచ్చింది. 2008నుండి విద్యలో నిన్న కాక మొన్న OC జనాభా మూడు రోజులలో EWS తెచ్చుకున్నారు. రాజ్యం చేతిలో ఉంది కాబట్టి. బహుజన రాజ్యం మనదైతే మన వర్గాలకు మేలు చేసే అవకాశం దక్కుతుంది. అగ్రవర్ణ పార్టీలకు అవకాశం ఇచ్చి పట్టం కట్టబెడితే తరతరాలు మనము పేదవారిగానే మిగిలిపోతాము. బహుజనులము కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదల ఏకమై బహుజన రాజ్యాన్ని సాధిద్దాం సూర్యాపేట గడ్డ మీద వట్టే జానయ్య యాదవ్ ని గెలిపిద్దాం. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# చావునోటి లో తలపెట్టి బయటికి వచ్చాను

## బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**



బహుజనుల చైతన్య పరచడానికి బిఎస్పీ పార్టీలో చేరినట్లు బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం చివ్వెంల మండలం తుల్జారావుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన జానయ్య యాదవ్ కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వకపోవడంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి ఆత్మ ఘోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్ చారి ఆత్మ శాంతించాలంటే బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బహుజనులు ప్రాణ త్యాగాలు చేస్తే దొరలు పరిపాలన చేస్తున్నారని అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి చేసే అక్రమాలను ప్రజలకు చెప్పేందుకు చావునోటి లో తలపెట్టి బయటికి వచ్చినానని అన్నారు. దొరల పాలన నుంచి విముక్తిపొందాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ మురళి తోపాటు 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బోడబట్ల సునీత శ్రీను, సుంకరబోయిన రాజు, దేశ బోయిన సురేష్, పచ్చిపాల మధు, బోడబట్ల ప్రవీణ్, పచ్చిపాల నవీన్, గ్రామ ఇన్చార్జి వెంకన్న, ధన మూర్తి, వీరన్న, వెంకన్న, ఉదయ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలన

## సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా

**జయభేరి, సూర్యాపేట :**



ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల ర్యాండమైజేషన్ సంబంధిత ఆర్.ఓ లతో కలసి పరిశీలించడం జరిగిందని సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా తెలిపారు. ఈవీఎం మిషన్ యొక్క రాండమైజేషన్ సూర్యాపేట నియోజక వర్గానికి సంబంధించి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ గోడౌన్ నందు పరిశీలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజక వర్గానికి సంబంధించి తుంగతుర్తి రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు రాండమైజేషన్ నిర్వహణ తీరును పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగ తుర్తి ఆర్.ఓ ఏ. వెంకట్ రెడ్డి, సూర్యాపేట ఆర్.ఓ వీరబ్రహ్మ చారి, తహశీల్దార్లు, వివిధ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మూడంతస్తుల మేడలు ఏసీ కార్లు, సావుకారి శికారులు వదిలి రోడ్ల మీదకు వస్తున్న దొర కుటుంబం అబ్బా ఇదిరా జానయ్య దెబ్బ.**









# ఆస్ట్రేలియాతో.. తస్మాత్ జాగ్రత్త

**జయభేరి, ముంబై, నవంబర్ 18 :**

భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్లో ఆస్ట్రేలియా పడిలేచిన కెరటంలా సాగి ఫైనల్కు చేరుకుంది. తొలి రెండు మ్యాచుల్లో ఘోర పరాజయాల నుంచి కోలుకుని ఆ తర్వాత వరుస విజయాలతో కంగారులు ఫైనల్కు చేరారు. ఫైనల్లో భారత జట్టు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా భారీ మూల్యం చెల్లించక తప్పదని రోహిత్ సేనను పలువురు మాజీ క్రికెటర్లు హెచ్చరిస్తున్నారు. పట్టువదలని విక్రమార్కుల్లా ఆఖరి వరకు పోరాడే ఆటగాళ్లున్న ఆస్ట్రేలియాతో పోటీ అంటే మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

**డేవిడ్ వార్నర్:** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్.. ఆరంభంలోనే బౌలర్లపై ఎదురు దాడికి దిగి మ్యాచ్ను ఆస్ట్రేలియా వైపు తిప్పేస్తున్నాడు. బౌలర్ల లయను దెబ్బ తీయడంలో వార్నర్ ముందుంటాడు. ఈ ప్రపంచకప్లో 10 మ్యాచుల్లో 528 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. వార్నర్ను ఎంత త్వరగా పెవిలియన్ చేరిస్తే టిమిండియా పని అంత సులువు అవుతుంది.

**ట్రావిస్ హెడ్:** సౌతాఫ్రికాతో సెమీ ఫైనల్లో ఓపెనర్ ట్రవిస్ హెడ్ బ్యాట్తోనే కాకుండా బంతితోనూ మెరిసి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. గాయం కారణంగా ఆరంభంలో మ్యాచ్లకు దూరమైన ఓపెనర్గా హెడ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడతాడు. నిలబడ్డాడా బ్యాట్తో విధ్వంసం సృష్టిస్తాడు.

**గ్లెన్ మ్యాక్స్వెల్ :** అఫ్గానిస్థాన్తో జరిగిన మ్యాచ్లో మ్యాక్స్వెల్ విధ్వంసం గుర్తుండే ఉంటుంది. తనదైన రోజున మ్యాచ్ను ఒంటిచేత్తో గెలిపించే సత్తా మ్యాక్స్వెల్కు ఉంది. ఇప్పటికే భీకర ఫామ్లో ఉన్న మ్యాక్స్వెల్ ఏ రోజున ఎలా ఆడతాడో చెప్పలేం. ఇతడిపైనా టీమిండియా కన్నేసి ఉంచాల్సిందే.

**స్టీవ్ స్మిత్ :** ఈ ప్రపంచకప్లో భారీగా పరుగులు చేయకున్నా స్టీవ్ స్మిత్పై భారీ అంచనాలు ఉన్నాయి. నెమ్మదిగా ఆడుతూ అవసరమైనప్పుడు దూకుడుగా ఆడడం స్టీవ్ స్మిత్కు వెన్నతో పెట్టిన విద్య. స్మిత్ను స్పిన్నర్లు త్వరగానే వలలో వేసుకోవాలి.

వీరిద్దరూ ఆస్ట్రేలియా బౌలింగ్ దళంలో ప్రధాన అస్త్రాలు. పదునైన యార్కర్లు, బౌన్సర్లతో బ్యాటర్లను ఇబ్బంది పెడతారు. ప్రపంచకప్ లీగ్ మ్యాచ్లోనూ టీమిండియాపై రెండు పరుగులకే మూడు వికెట్లు నేలకూల్చారు. రోహిత్ మరోసారి వీరి పని పడితే భారత్కు ఎదురుండదు. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో ఆడమ్ జంపా విఫలమైనా.. స్పిన్కు అనుకూలించే ఈడెన్ గార్డెన్స్ పిచ్పై జంపా కీలకంగా మారే అవకాశం ఉంది. స్పిన్ను పటిష్టంగా ఎదుర్కొనే టీమిండియా బ్యాటర్లు మరోసారి అదే కొనసాగిస్తే టీమిండియాకు ఎదురుండదు. సొంతగడ్డ పై ప్రపంచకప్2023 టోర్నీలో ఇప్పటి దాకా అపజయమన్నదే ఎరుగని టీమిండియా ఫైనల్లో కంగారూ జట్టుతో పోటీకి సిద్ధమైంది. ఇప్పటికే ఐదుసార్లు చాంపియన్గా నిలిచిన ఆసీస్ ఆరో టైటిల్ను ఖాతాలో వేసుకోవాలని పట్టుదలగా ఉంది. 2015 వన్డే ప్రపంచకప్ విజయం, 2022 టెస్టు ఛాంపియన్షిప్ గెలుపుతో ఆస్ట్రేలియా నాకౌట్ మ్యాచుల్లో అద్భుతంగా ఆడుతున్నది సుస్పష్టం. ఈ ప్రపంచకప్ సెమీస్లోనూ దాన్ని మరోసారి నిరూపిస్తూ ఆస్ట్రేలియా ఒత్తిడిని చిత్తు చేస్తూ దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. ఆటగాళ్లు మారినా.. ఆస్ట్రేలియా క్రికెట్లో ప్రొఫెషనలిజానికి లోటు ఉండదు. ఓటమిని ఒప్పుకోకుండా తుదికంటా పోరాడే తీరు వారిని భిన్నంగా నిలబెడుతుంది. ఈసారి కూడా ఆస్ట్రేలియాను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు.



# నయన్ బర్త్‌డే స్పెషల్..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార. గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయనతార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అయితే బర్త్‌డే కానుకగా ఈ సినిమా నుంచి నయన్ కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నయనతార ట్రెడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇక వై నాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్రన్, శశికాంత్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయానేది ఈ సినిమా స్టోరీ అని మేకర్స్ వెల్లడించారు.




# మృణాళ్‌ఠాకూర్ వీడియోలకు నెటిజన్లు ఫిదా

ఇప్పుడు ఇండస్ట్రీతోపాటు నెటిజన్లు, మూవీ లవర్స్ అంతా జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఠక్కున చెప్పే పేరు మృణాళ్‌ఠాకూర్. లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకున్న ఈ మరాఠీ భామ సీతారామం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఈ చిత్రంలో మృణాళ్ ఠాకూర్ పోషించిన సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్ర ప్రేక్షకులకు చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. సోషల్ మీడియాలో వన్ ఆఫ్ ది లీడింగ్ క్వీన్‌గా మారిన ఈ బ్యూటీకి సంబంధించి ఏదైనా పోస్ట్ వచ్చిందంటే ఖచ్చితంగా వైరల్ అవ్వాల్సిందే. తాజాగా మృణాళ్‌ఠాకూర్ పలు ఈవెంట్స్‌కు సంబంధించిన బీటీఎస్ వీడియో ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో సాగుతున్న ఈ వీడియో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తోంది. ఇటీవలే **Aankh Micholi** ప్రమోషన్స్‌లో భాగంగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ **Aankh Micholi**లో హీరోయిన్‌గా నటిస్తోంది. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల కానుంది. హిందీలో మరో రెండు సినిమాలు చేస్తోంది మృణాళ్ ఠాకూర్ . తెలుగులో నానితో కలిసి హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ నటిస్తోన్న ఫ్యామిలీ స్టార్‌లో ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తోంది.



# అమ్మకు చెప్పి వెక్కివెక్కి ఏడ్చాను

సినిమా ప్రమోషన్‌లో భాగంగా అప్పుడప్పుడు ఇంటర్వ్యూలు ఇవ్వడం కథానాయికలకు పరిపాటే. ఆ సందర్భాల్లో మీడియా నుంచి ఎదురయ్యే ప్రశ్నలు ఒక్కోసారి ఇరకాటంలో పడేస్తుంటాయి. కొందరు హీరోయిన్లు తెలివిగా సమాధానాలిచ్చేసి తప్పించుకుంటూవుంటారు, కొందరు హీరోయిన్లు మాత్రం సూటిగా సమాధానాలిచ్చేస్తుంటారు. పాయల్ రాజ్‌పుత్ రెండో టైపు. రీసెంట్‌గా తన సినిమా ప్రమోషన్లో భాగం ఆమెకు మీడియా నుంచి అనూహ్యమైన ప్రశ్న ఎదురైంది. చదువుకునే రోజుల్లో కానీ, చిత్ర పరిశ్రమలోకానీ మీకు క్రష్ ఎవరైనా ఉన్నారా? అనేది ప్రశ్న. దీనికి పాయల్ తడుముకోకుండా సమాధానమిచ్చేసింది. 'స్కూల్ డేస్‌లో ఓ అబ్బాయిని ఇష్టపడ్డాను. తను కనిపిస్తే చాలు గుండెల్లో బరువుగా ఉండేది. తెలీని బాధ. ఓసారి నేరుగా ప్రపోజ్ చేశాను. తను నిర్మొహమాటంగా రిజెక్ట్ చేశాడు. అప్పుడు నా బాధ వర్ణనాతీతం. తిండి కూడా సహించేదికాదు. అమ్మకు చెప్పి వెక్కివెక్కి ఏడ్చాను. ఆ బాధతోనే ఎగ్జామ్‌లో కూడా ఫెయిల్ అయ్యాను' అంటూ చెప్పుకొచ్చింది పాయల్.



# రెండువారాల్లో ఇంత మార్పా?

సారా ఆలీఖాన్.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్‌ని దక్కించుకున్న క్రేజీ హీరోయిన్. సారా ఈ మధ్య ఓ భిన్నమైన ఫొటోను తన ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆ ఫోటో తనదే. యోగా మ్యాట్ పై కూర్చుని బెల్లీ ఫ్యాట్ ని చూపిస్తూ తాను దిగిన ఫొటో అది. ఆ ఫోటోని షేర్ చేసి, 'నిజంగా ఈ విషయంలో నేను చాలా ఇబ్బంది పడుతున్నాను. రీసెంట్ ఈవెంట్స్‌లో నా శరీర బరువు నన్ను చాలా ఇబ్బందులకు గురిచేసింది. ముఖ్యంగా నా బెల్లీ ఫ్యాట్. అది నాకు పెద్ద మైనస్. అందుకే దానిపై యుద్ధం ప్రకటించా' అంటూ వెంటనే మరో ఫొటో షేర్ చేసింది. తను బెల్లీ ఫ్యాట్‌ని కరిగించి స్లిమ్ అయిన ఫొటో అది. రెండు వారాల్లో ఇంత మార్పా? అంటూ నెటిజన్స్ ఆ ఫొటోలు చూసి షాక్‌కి గురవుతున్నారు. ఏది ఏమైనా సారా నేటి యువతరంలో గొప్ప స్ఫూర్తినే నింపింది.

# 'విశ్వంభర'లో సునీల్?

'పుష్ప' చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో మెప్పించారు సునీల్. ఆ సినిమా తర్వాత తన పంథా మార్చుకొని విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'జపాన్' చిత్రంలో కూడా సునీల్ సరికొత్త క్యారెక్టర్‌లో కనిపించారు. తాజా సమాచారం ప్రకారం అగ్ర హీరో చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర'లో (టైటిల్ పరిశీలనలో ఉంది) సునీల్ కీలకమైన పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. చిరంజీవి నటించిన ఇంద్ర, స్టాలిన్, అందరివాడు, జై చిరంజీవా, గాడ్ ఫాదర్ వంటి చిత్రాల్లో సునీల్ కీలకమైన పాత్రల్లో నటించి మెప్పించిన విషయం తెలిసిందే. ఈ సెంటిమెంట్ దృష్ట్యా 'విశ్వంభర' చిత్రంలో కూడా సునీల్ కోసం దర్శకుడు వశిష్ట మంచి పాత్రను డిజైన్ చేశారని చెబుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో తెరకెక్కబోతున్న 'విశ్వంభర' రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 25 నుంచి హైదరాబాద్‌లో మొదలుకానుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com